















తప్పుడు హామీలిచ్చే వారిని నమ్మవద్దు

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు
- నిడదవోలు 14, 16 వార్డుల్లో గడప గడపకూ..


మహిళలకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ ఇస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

నిడదవోలు: ఎన్నికలు సమీపిస్తున్న ప్రస్తుత తరుణంలో మాయ మాటలు చెబుతూ, తప్పుడు హామీలిచ్చే వారిని నమ్మవద్దని ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు సూచించారు. కరోనా వంటి కష్ట కాలంలో కూడా ప్రజలకు మేలు చేసిన జగనన్న ప్రభుత్వాన్ని ఆద రించాలని కోరారు. పట్టణంలోని 14, 16 వార్డులలో సోమవారం ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిం చారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వారికి వివరించారు. అవ్వా ఫించన్ వస్తుందా? అమ్మ ఒడి పథకం, వైఎస్సార్ ఆసరా, సున్నా వడ్డీ, చేయూత పథకాల సొమ్ములు ఖాతాలో పడ్డాయా? అంటూ అక్కాచెల్లెమ్మలను ఆప్యా యంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు మాట్లాడుతూ గత నాలుగేళ్లలో ఒక్కసారి కూడా జనం ముఖం చూడని టీడీపీ నాయకులు ఇప్పుడు వచ్చి మభ్య పెట్టేందుకు యత్నిస్తున్నారన్నారు. కోవిడ్ సమయంలో ప్రజల ప్రాణాలు పోతున్నపుడు ఏమయ్యారని టీడీపీ నాయకులను నిలదీయాలని ప్రజలకు సూచించారు. పార్టీలు, కులమతాలతో సంబంధం లేకుండా అర్హత కలిగిన ప్రతి ఇంటికి రూ.50 వేల నుంచి గరిష్టంగా రూ. 15 లక్షల వరకూ లబ్ధి చేకూరిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, వైస్ చైర్‌పర్సన్ గంగుల వెంకటలక్ష్మి, కమిషనర్ కేవీ పద్మావతి, వైస్సార్ సీపీ పట్టణ కార్యదర్శి గాజుల రంగారావు, కౌన్సిలర్లు పడాల శిరీష, తోలేటి ఝాన్సీ, కామిశెట్టి వెంకట సత్య నారాయణ, కొత్తపల్లి సుప్రియ, ఎండీ షకీరాబేగం, ఆకుల ముకుందరావు, గోపిరెడ్డి శ్రీనివాస్, పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఐకేపీ ఏపీఎంగా విజయనిర్మలకుమారి



నల్లజర్ల: ఐకేపీ నల్లజర్ల ఏపీఎంగా కె.విజయ నిర్మల కుమారి నియమి తులయ్యారు. ఈమె కొవ్వూరులో పనిచేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇంతవరకూ ఇక్కడ ఏపీ ఎంగా పనిచేసిన నాగేశ్వరరావు బది లీపై నిడమర్రు వెళ్ళారు. విజయనిర్మ లకుమారి సోమవారం బాధ్యతలు చేపట్టారు.

సైకిల్ స్టాండ్‌కు టెండర్ల ఆహ్వానం

కొవ్వూరు: స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్‌లో మోటార్ సైకిల్ స్టాండ్, ఆర్‌బీఐ గుర్తింపు పొందిన బ్యాంకులు ఏటీఎం ఏర్పాటు చేసుకోవడానికి, స్టాల్స్ ఏర్పాటుకు సీల్డ్ టెండర్లను ఆహ్వానిస్తు న్నామని కొవ్వూరు డిపో మేనేజర్ వైవీవీఎస్ కుమార్ సోమవారం తెలిపారు. మోటార్ సైకిల్ స్టాండ్ ఏర్పాటుకు ఎస్సీ, ఎస్టీ, బీసీలు మాత్రమే అర్హులన్నారు. పూర్తిచేసిన టెం డర్ దరఖాస్తులను ఈ నెల 15 నుంచి 18 వరకు ఉదయం పది న్నర నుంచి సాయంత్రం ఐదు గంటల వరకూ తమ కార్యా లయం పని వేళల్లో అందజేయాలని సూచించారు. బస్ కాం ప్లెక్స్‌లో స్టాల్స్ ఏర్పాటుకు మాత్రం 19వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంట రూ.250 , జీఎస్టీతో చెల్లించి దరఖాస్తులను పొందవచ్చన్నారు. వివరాల కోసం 73829 07535, 94915 40698 అనే నంబర్లలో సంప్రదించాలన్నారు.

వారి త్యాగాలను సదా స్మరించుకుందాం

- గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు
- పలుచోట్ల నాభూమి- నాదేశం కార్యక్రమాలు


దేవరపల్లిలో నా భూమి-నా దేశం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

దేవరపల్లి: నా భూమి- నాదేశం కార్యక్రమాన్ని సోమవారం దేవరపల్లి గ్రామ సచివాలయం వద్ద గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ప్రారం భించారు. అనంతరం ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలారి వెంకట్రావు మాట్లాడుతూ ఎంతోమంది త్యాగమూర్తుల ప్రాణ త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కేవీకే దుర్గారావు, సర్పంచ్ కడిమి వీరకుమారి, ఎంపీడీఓ డీబీఆర్ కృష్ణంరాజు, తహసీల్దార్ ఎం.రామకృష్ణ, గ్రామ సచివాలయం కార్యదర్శి ఎస్. రవికిషోర్, సొసైటీ అధ్యక్షుడు కవల శ్రీనివాస్ పాల్గొన్నారు. దేశ కోసం పోరాడిన త్యాగధ నుల త్యాగాలను గౌరవిస్తామంటూ ప్రతిజ్ఞ చేశారు.

నిడదవోలు రూరల్: స్వాతంత్ర్య సమర యోధు లను స్మరించుకుంటూ ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని చాటాలని వైఎస్సార్ సీపీ మం డల శాఖ అధ్యక్షుడు అయినీడి పల్లారావు అన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా నాభూమి- నాదేశం, నేల తల్లికి నమ స్కారం- వీరులకు వందనం కార్యక్రమాలను రావిమెట్లలో సర్పంచ్ కాల్దారి సూర్యకుమారి అధ్య క్షతన సోమవారం నిర్వహించారు. అనంతరం అమరవీరుల స్థూపాన్ని ఆవిష్కరించారు.

చాగల్లు: ఆజాద్ కా అమృత్ మహోత్సవ్‌లో భాగం గా చాగల్లులో జాతీయ పతాకాలతో ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆత్మ చైర్మన్ గంద్రోతు సురేంద్రకుమార్ మాట్లాడుతూ మన జాతీయ జెం డాను గౌరవించాలన్నారు. జాతీయ జెండాలతో జైపూర్ షుగర్ ఫ్యాక్టరీ గేట్ వద్ద నుంచి చాగల్లు పంచాయతీ కార్యాలయం వరకూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి, కొండలరావు, దుర్గామల్లేశ్వరరావు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే తలారికి పాస్టర్ల సన్మానం


తెలికిచెర్లలో ఎమ్మెల్యే తలారి వెంకట్రావును సత్కరిస్తున్న పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు

నల్లజర్ల: సమాజం సుఖ, శాంతులతో ఉండాలని కాంక్షిస్తూ యునైటెడ్ పా స్టర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో తెలికిచెర్ల గ్రామం లోని కల్వరి సువార్త ప్రార్థనా మందిరంలో సోమవారం ప్రత్యేక ప్రార్థ నలు నిర్వహించారు. కార్యక్రమానికి పాస్టర్ ఎం.రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావును పాస్టర్స్ అసోసి యేషన్ ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో తెలికిచెర్ల సర్పంచ్ నక్కా పం డు, నల్లజర్ల సొసైటీ అధ్యక్షులు కారుమంచి రమేష్, పాస్టర్లు డి.మలాకీ, మర పట్ల జ్యోజి, ఇశ్రాయిల్, సురేష్,తి మోతీ పాల్గొన్నారు.

అలాంటి ఎరువులు, పురుగు మందులు వాడొద్దు

నల్లజర్ల: ప్రభుత్వ అనుమతి లేని ఎరువులు, పురుగు మందులను రైతులు కొనుగోలు చేయవద్దని మండల వ్యవసాయాధికారి కమల్‌రాజ్ సూచించారు. మండలంలోని పలు ఎరువులు, పురుగు మందుల షాపులను సోమవారం ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యా మైన ఎరువులు, పురుగు మందులను మాత్రమే విక్రయించాలని వ్యాపారు లకు సూచించారు. తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని సూచించారు. షాపుల అనుమతి పత్రాలు, సరకు నిల్వలు, రికార్డులు, బిల్లులను పరిశీలించారు. బయో ఫెర్టిలైజర్ అంటూ కొందరు మోసగాళ్లు లారీలపై బస్తాలు తీసుకు వచ్చి గ్రామాల్లో విక్రయిస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇలాంటి వారు ఫెర్టి లైజర్ కంట్రోల్ ఆర్డర్‌లో నిర్దేశించిన ఉత్పత్తులను విక్రయించబోన్నారు. అలాంటి ఎరువులను కొనుగోలు చేయవద్దన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి


గౌతమ్ కుమార్ (ఫైల్)

పెరవలి: పశ్చిమ గోదావరి జిల్లా పెంటపాడు మం డలం, అల్లంపురం వద్ద సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో పెరవలి మండలం అన్నవరప్పాడుకు చెందిన సాపిరెడ్డి గౌతమ్ కుమార్ (23) అక్కడికక్కడే మృతి చెందాడు. తల్లిదండ్రు లతో కలసి అల్లంపురంలో జరిగే ఓ వేడుకకు గౌతమ్‌కుమార్ వెళ్లాడు. సెంటర్‌కు వెళ్లి వస్తానని తల్లిదండ్రులతో చెప్పి గౌతమ్‌కుమార్ బైక్ తీసుకుని బయలుదేరాడు. రోడ్డుపై వెళుతుండగా ఎదురుగా లారీ వస్తోంది. దానిని తప్పించే ప్రయత్నంలో అతడు బైక్‌ను పక్కకు తీసే ప్రయత్నం చేశాడు. అయితే బైక్ అదుపు తప్పి లారీకి ఎదురుగా పడిపోయింది. అతడి మీదుగా లారీ వెళ్లిపోవడంతో తల పగిలి గౌతమ్‌కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాడేపల్లిగూడెం ప్రభు త్వాసుపత్రికి తరలించారు. గౌతమ్‌కుమార్ మరణించడంతో అతడి తండ్రి పుల్లయ్య, తల్లి కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నాడు.

నాలుగు వార్డు పదవులకే ఎన్నికలు

- ఐదు పంచాయతీ వార్డు పదవులు ఏకగ్రీవం
- నాలుగు స్థానాలకు బరిలో పది మంది
- అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు

కొవ్వూరు/గోపాలపురం/ నిడదవోలు రూరల్: డివిజన్‌లో ఉప ఎన్నికలు నిర్వహిస్తున్న తొమ్మిది పంచాయతీ వార్డుల్లో ఐదు ఏకగ్రీవంగా అయ్యాయని డివిజనల్ పంచాయతీ అధికారి వై.అమ్మాజీ తెలిపారు. నాలుగు వార్డులో పది మంది అభ్యర్థులు మెంబర్ పదవులకు పోటీ పడు తున్నారు. గోపాలపురంలో 12, 16 వార్డులకు ముగ్గురు చొప్పున పోటీ పడుతున్నారు. కొవ్వూరు మండలం ఐ.పంగిడి ఎనిమిదో వార్డుకు ఇద్దరు, ఉండ్రాజవరం మండలం దమ్మెన్ను పంచాయతీ తొమ్మిదో వార్డుకు ఇద్దరు పోటీలో ఉన్నారు.మొదట్లో 9 వార్డులకు 29 నామినేషన్‌లు దాఖలైతే ఉప సంహరణ సమయానికి 10 మంది బరిలో నిలిచారు.

సింగిల్ నామినేషన్లు దాఖలైన నిడదవోలు మండలం, పురుషోత్తపల్లిలో ఏడో వార్డుకు గుంటా గోపి (ఎస్సీ), తొమ్మిదో వార్డుకి రావిపాటి త్రివేణి (బీసీ), అదే మండలంలోని కాటకోటేశ్వరంలో ఒకటో వార్డుకు కొత్తలంక శకుంతల (అన్ రిజర్వుడు)లు ఉండ్రావజరం మండలం కె.సావరంలో 11వ వార్డుకు దొంగ దుర్గ (బీసీ మహిళ), పెరవలి మండలం అజ్జరంలో రెండో వార్డుకు చామర్తి నాగ లలితాకుమారి (అన్ రిజర్వుడు మహిళ) ఏకగ్రీవం అయినట్లు డీఎల్‌పీవో ప్రకటించారు.

పోటీలో ఉన్నది వీరే..

కొవ్వూరు మండలం ఐ.పంగిడి పంచాయతీ ఎనిమిదో వార్డుకు పోలుమాటి గన్నెమ్మ (గౌను), కొడమంచిలి నాగమణి (కుక్కర్)లు పోటీ పడుతున్నారు. ఉండ్రాజవరం దమ్మెన్ను తొమ్మిదో వార్డుకు కొడవటి సూరిపండు (కుక్కర్), మటపర్తి అచ్యుత రామయ్య (గౌను) పోటీ పడుతున్నారు. గోపాపురంలో 12వ వార్డుకు కూనపోము శాంతకుమారి (కుక్కర్), కొల్లి పద్మావతి (గౌన్), షేక్ వహీదా (స్టూలు) గుర్తులు కేటాయించారు. గోపాలపురం 16వ వార్డుకు కొడవటి విజయ చంద్రబాబు (కుక్కర్), రాపాక శ్యాంబాబు (గౌను), సనమండ్ర బాబురావు (స్టూలు) గుర్తులు కేటా యించారు. బరిలో ఉన్న అభ్య ర్థులకు అక్షర క్రమాన్ని బట్టి గుర్తులు కేటాయించారు. ఈనెల 17వ తేదీ ఐదు గంటలతో ప్రచారం ముగుస్తుంది.19వ తేదీ ఉదయం ఏడు నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ నిర్వహించారు.మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడిస్తారు. ఇప్పటికే అభ్యర్థులు గ్రామాల్లో ఓటర్లును ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు.











